# ఎల్లుండే ఎన్నిక

- స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికపై ఉత్కంఠ
- ఏర్పాట్లు సిద్ధం చేసిన అధికార యంత్రాంగం
- నేడు రెండో విడుత సిబ్బందికి శిక్షణ
- 27న కేంద్రాలకు సామగ్రి తరలింపు, 28న పోలింగ్
- ఎవరి బలం..బలగం ఎంతో..!



ఎమ్మెల్సీ అభ్యర్థి నవీన్‌రెడ్డి



ఎమ్మెల్సీ అభ్యర్థి జీవన్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 25, ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ శాసనమండలి ఉప ఎన్నికపై ఉత్కంఠ నెలకొన్నది. ప్రధానంగా కాంగ్రెస్ నుంచి మన్నె జీవన్‌రెడ్డి బరిలో ఉండగా, బీఆర్ఎస్ నుంచి నవీన్‌రెడ్డి పోటీలో ఉన్నారు. అయితే పోటీ ప్రధానంగా వీరి ఇద్దరే మధ్యే ఉన్నది. ఓటర్లను మచ్చిక చేసుకునేందుకుఇప్పకిటే క్యాంపులకు తరలించగానభ్యులందరూ తమకు అనుకూలంగాఓట్లు వేస్తారా లేదాఅంటూ సందిగ్ధంలో పడ్డట్లు తెలుస్తున్నది.అయితే తమ బలాబలాలకు అనుకూలంగా తమకు ఉన్నసంబంధాల ప్రకారంఎవరికీ వారే తాయిళాలు ముట్టజెప్పినప్పటికీ ఓటర్లు నిజాయితీగా వేస్తారా అనే సందేశం అభ్యర్థుల్లో నెలకొన్నది.ఈనెల28 ఎమ్మెల్సీ ఉప ఎన్నిక జరగనుండగా ఏప్రిల్ 2న ఫలితాలు వెలువడనున్న విషయం తెలిసిందే.

**ఎవరి బలమెంత?:** ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో ఎవరి బలమెంతో తెలిస్తే గెలుపు చాలా సులభంగా అంచనా వేయవచ్చు. అయితే ప్రస్తుతం కొంత భిన్నమైన పరిస్థితులు నెలకొన్నాయి. గత ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎన్నికైన ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు,కౌన్సిలర్లు,ఎంపీలు, ఎమ్మెల్సీలుఉన్నారు. ఎంపీలు 2,ఎమ్మెల్యేలు14, ఎంపీటీసీలు888, జెడ్పీటీసీలు 83, కౌన్సిలర్లు 449 ఉన్నారు. మొత్తం 1439మంది సభ్యులు ఓటింగ్‌లో పాల్గొననుండగా ప్రాధాన్యత ఓట్లు ప్రకారం విజేతను ప్రకటిస్తారు. అయితే ఓటర్లు సుమారు 900వరకు బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారు ఉండడంతో సంఖ్యాబలంతో తానే గెలుస్తామనే ధీమాలో అభ్యర్థి నవీన్‌రెడ్డి ఉన్నారు. గత ప్రభుత్వంపై వ్యతిరేఖత ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండడంతోపాటు తమకు అనుకూలంగా ఓటు వేస్తారని, చాలా మంది ఇప్పటికే హస్తం గూటికి చేరడంతోపాటు చేరని వాళ్లు కూడా చేరేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. దీంతో మన్నె జీవన్‌రెడ్డి కూడా తానే గెలుస్తాననే ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇద్దరి అభ్యర్థులోనూ తమవెంట ఉన్నది నిజమైన బలగమేనా అనే సంశయంలో ఉన్నట్లు తెలుస్తున్నది. ఇప్పటికే చాలా మంది కౌన్సిలర్లు, జెడ్పీటీసీలు ఇద్దరి అభ్యర్థులతో టచ్‌లో ఉన్నట్లు సమాచారం. ఈక్రమంలో తమకే ఓటర్ల మద్దతు ఉంటుందని బలంగా చెప్పలేకపోతున్నారు. తమ వెంట ఇంత మంది ఉన్నారు గెలుపు తమదే అనే ధీమాలో ఉన్న అభ్యర్థికి తన బలం నిజమైనదా కాదా తెలియాలంటే ఏప్రిల్ 2వరకు వేచి ఉండాల్సిందే.

**నేడు సిబ్బందికి రెండో విడుత శిక్షణ:** ఉప ఎన్నికకు సంబంధించి మహబూబ్‌నగర్‌లోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయ కార్యాలయంలో ఈనెల 23న తొలి విడుత శిక్షణ కార్యక్రమం పూర్తికాగా మంగళవారం రెండో విడుత శిక్షణ కార్యక్రమం జరగనున్నది. అయితే పోలింగ్ ప్రక్రియ బ్యాలెట్ పేపర్ ఆధారంగా జరుగనుండడంతో సిబ్బంది రెండు విడుతలుగా శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటుచేశారు. ఈమేరకు పారదర్శంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు రిటర్నింగ్ అధికారి,కలెక్టర్ జిరవినాయక్ తెలిపారు. మహబూబ్‌నగ్ స్థానిక సంస్థల నియోజకవర్గ శాసనమండలి ఉప ఎన్నికల ఏర్పాట్లపై నియోజకవర్గ పరిధిలోని మహబూబ్‌నగర్. నారాయణపేట, నాగర్‌కర్నూల్, గద్వాల,వనపర్తి, వికారాబాద్, రంగారెడ్డి జిల్లాల ఏఆర్‌వోలు,ఉపఎన్నిక నిర్వహణకు నియమించిన నోడల్ అధికారులతో వెబెక్స్ సమావేశం నిర్వహించి పోలింగ్, కౌంటింగ్, ఏర్పాట్లపై సూచనలు చేశారు. ఏఆర్‌వోలు, నోడల్ అధికారులు సమన్వయంతో పని చేసి భారత ఎన్నికలఆదేశాను అనుసరించి ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఉప ఎన్నిక నిర్వహణకు పోలింగ్ సిబ్బంది, మైక్రో అబ్జర్వర్, పీవో, ఏపీవో ఇతరపోలింగ్ సిబ్బంది నియమించి ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. మాస్టర్ ట్రైనర్ల ద్వారా పీవో, ఏపీవో ఇతర పోలింగ్ సిబ్బందికి నేడురెండో విడుత శిక్షణ తరగతులు నిర్వహించనున్నారు. బ్యాలెట్ పేపర్లో ప్రాధాన్యత ప్రకారం అసెంబ్లీ ఎన్నికలకుభిన్నంగాజరుగుతుందని, శిక్షణలో వివరించాలన్నారు.

- ఈనెల 28న పోలింగ్, ఏప్రిల్ 2న ఫలితాలు..
- ఉప ఎన్నకకు 10పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు.
- ఈనెల27న పోలింగ్ కేంద్రాలకు సామగ్రి పంపిణీ చేస్తారు.
- పట్టిష్ట బందోబస్తు మధ్య ఎస్కార్టతో పోలింగ్ కేంద్రాలకు సామగ్రి పంపిణీ చేయడం జరగుతుందన్నారు.
- పోలింగ్ వెబ్ క్యాస్టింగ్ వీడియోగ్రఫీ నిర్వహిస్తారు.
- జెడ్పీ సీఈవో,మున్సిపల్ కమిషనర్లు ఓటర్లకు ఐడీ కార్డులు జారీ చేయనున్నారు.

# మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

## ప్రజలే నాకు టికెట్ ఇప్పించారు

- నన్ను గెలిపించండి.. సేవకుడిగా పనిచేస్తా
- కాంగ్రెస్ సెక్యులర్ పార్టీ
- ఈడీ, ఐటీ దాడుల పేరుతో బీజేపీ అణచివేత
- బీజేపీ రైతు వ్యతిరేఖ ప్రభుత్వం
- బీఆర్ఎస్‌కు అభ్యర్థులే లేరు..
- నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి మల్లురవి



**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 25, ప్రభాతవార్త:** తనకు ఎంపీ టికెట్ వచ్చేలా చేసింది నాగర్‌కర్నూల్ ప్రజలే అని, టికెట్ ఇప్పించింది కూడా ప్రజలే అని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి మల్లు రవి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎప్పుడు ఎవరికి అవసరం ఉన్నా అందుబాటులోకి వస్తా..24గంటలు365 రోజులు ప్రజలకు అందుబాటులో ఉంటానని చెప్పారు. ప్రతి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త ఈరెండు నెలలు కష్టపడి పని చేయాలని తాను గెలిస్తే రానున్న ఐదేండ్లు అన్ని విధాలా సేవా చేస్తానని మాటిచ్చారు. స్వాతంత్ర్యం అనంతరం మైనార్టీలు, మహిళలు, దళితులు, ఎస్టీలు, బీసీలకు అన్ని రంగాల్లో రిజర్వేషన్ పెట్టిందే కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ పార్టీ అని, అన్ని కులాలు, వర్గాలకు సమన్యాయం చేస్తుందన్నారు. ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలకు రిజర్వేషన్లు లేకుండా బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛా హక్కును కాలరాస్తూ అణిచివేసే దిశగా బీజేపీ ఐటీ, ఈడీ, సీబీఐ పేరుతో దాడి చేస్తుందని ఆరోపించారు. భారత ప్రజలు బిక్కుబిక్కు మంటూ బతుకుతున్నారని, ప్రజల స్వేచ్ఛను హరిస్తుందన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక ధనవంతులు, పేదలకు మధ్య దూరం పెరిగిందన్నారు. బీజేపీ పాలనలో ధనవంతులు భారతదేశం, పేదల భారతదేశం అని ప్రస్తుతం దేశం రెండుగా విడిపోయిందన్నారు. పార్లమెంట్ సభ్యుడిగా గెలిపిస్తే ప్రజలకు ఎంతోకొంత మేలు చేయాలనే ఆలోచనతో ముందుకెళ్తున్నట్లు తెలిపారు. దేశంలో రెండు కోట్ల మందికి ఉద్యోగాలు ఇస్తానని చెప్పిన మోడీ ఎవరికి ఇచ్చారో చెపాలని డిమాండ్ చేశారు. ఇదేనా మోడీ చెప్పిన గ్యారంటీ అంటూ దుయ్యబట్టారు. గత పదేండ్లలో ధరలు రెట్టింపు అయ్యాయన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం వల్ల నిత్యావసర ధరలు అమాంతం పెరిగాయన్నారు. రైతులకు మినిమం సపోర్ట్ ప్రైజ్ అడిగితే ఢిల్లో టియర్ గ్యాస్ ప్రయోగించి, అరెస్ట్ చేసి నానా ఇబ్బందులకు గురిచేసిన రైతు వ్యతిరేఖ ప్రభుత్వం బీజేపీ అని మండిపడ్డారు. కాంగ్రెస్ హయాంలో మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు రూ.73వేల కోట్ల రైతుల అప్పులు మాఫీ చేశారని, కానీ మోడీ మాత్రం లక్షల కోట్లు బడా బాబుల రుణాలు మాఫీ ఎందుకు చేశారని ఎవరికీ మేలు చేయడానికి అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ పరిస్థితి అధోగతి పాలైందన్నారు. పోటీ చేసే అభ్యర్థులే లేరని చెప్పారు. రాష్ట్రంలో బీజేపీ గెలిచినా పర్వాలేదు కానీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలువొద్దని కావాలని బీఆర్ఎస్ డమ్మీ అభ్యర్థులను బరిలో ఉంచిందని పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల అనంతరం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాలు మూతపడుతాయని జోష్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ చెప్పినట్లుగానే గ్యారంటీలను అమలు చేస్తుందని ఇప్పటికే ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, రూ.10లక్షల రాజీవ్ ఆరోగ్య భీమా, రూ.500సిలిండర్, 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అమలు చేసిందన్నారు. గ్యారంటీల అమలు అందరికీ కనిపిస్తుందని, బీజేపీ, బీఆర్ఎస్ నాయకులకు కనిపిస్తలేదన్నారు. దేశంలో నిశ్శబ్ద విప్లవ రాబోతుందన్నారు. ఇండియా కూటమి కేంద్రంలో అధికారం చేపడుతుందన్నారు. రాష్ట్రంలో ఎలాగైతే అరాచక పాలన అంతం చేసి కాంగ్రెస్ అధికారం చేపట్టిందో దేశంలో కూడా బీజేపీ ప్రభుత్వం కూలదోసి కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందన్నారు. కార్యక్రమంలో మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, సుదర్శన్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పండుగలు ఐకమత్యానికి నిదర్శనం

- నాగర్‌కర్నూల్ ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్



జర్నలిస్టులతో హోలీ సంబురాల్లో ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 25 ప్రభాతవార్త:** పండుగల ఐకమత్యానికి దోహదపడుతాయని నాగర్‌కర్నూల్ ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అన్నారు. సోమవారం నాగర్‌కర్నూల్ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జర్నలిస్టులతో కలిసి ఆయన హోలీ సంబురాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పండుగలు మనుషుల మధ్య సంబంధాలను దగ్గర చేస్తాయని, ఈ యాంత్రిక జీవనంలో మనందరిని కలువడానికి ప్రయత్నం చేయాలని, అప్పుడే మానసిక ప్రశాంతత బలపడుతుందన్నారు. జర్నలిస్టులతో పాటు పోలీసు కుటుంబ సభ్యులతో ఎస్పీ హోలీ సంబురాల్లో పాల్గొన్నారు. అదే విధంగా జిల్లా ఓల్డ్ పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో జిల్లాలోని పోలీస్ అధికారులతో కలిసి ఎస్పీ దంపతులు హోలీ సంబురాల్లో పాల్గొని పండుగ వేడులకను అంగరంగా వైభవంగా నిర్వహించుకున్నారు. హోలీ సంబురాల్లో జిల్లా ఎడీడీఎల్‌ఎస్పీ సీహెచ్ రామేశ్వర్, డీఎస్పీ శ్రీనివాస్‌తో పాటు పోలీస్ సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది,సీనియర్ జర్నలిస్టులు అబ్దుల్లాఖాన్, చంద్రశేఖర్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, ఖానాపురం ప్రదీప్, రాజేష్‌గౌడ్, బాలస్వామి, ఫోటో జర్నలిస్టు కపిలవాయి రాజు, సుధాకర్‌రెడ్డి, శేఖర్, రామకృష్ణ, సైదులు, ఎండి.రియాజ్ తదితరులు ఉన్నారు.

## హోలీ వేడుకలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎస్పీ





**వనపర్తి టౌన్,మార్చి 25,ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, గద్వాల జిల్లా ఎస్పీ రీతి రాజ్ ఐపీఎస్,వనపర్తి అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్, కుటుంబ సమేతంగా వెళ్లీ హెూలీ శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీ సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి,జిల్లా పోలీసులతో కలిసి హెూలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు.పరేడ్ మైదానం నుండి పోలీసులు బ్యాండ్ మేళాలతో ఎస్పి క్యాంప్ కార్యాలయానికి చేరుకొని తిరిగి పెరేడ్ గ్రౌండ్ వరకు వచ్చి వేడుకలు జరుపుకున్నారు.అనంతరం వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఐపీఎస్ గద్వాల జిల్లా ఎస్పీ వనపర్తి జిల్లా అడిషనల్ కలెక్టర్,ఎస్పీ తో కలిసి ఆనందోత్సవాల నృత్యాలు చేస్తూ,పోడి రంగులు చల్లుతూ సందడి చేశారు.అనంతరం జిల్లా పోలీసులకు వారి కుటుంబ సభ్యులకు,జిల్లా ప్రజలకు హెూలీ శుభాకాంక్షలు తెలుపుతూ మిఠాయిలు అందించారు.ఇతరులకు ఇబ్బంది కలగకుండా ప్రశాంతమైన వాతావరణంలో పండుగను నిర్వహించుకోవాలని సూచించారు.ఈ సంబరాల్లో అదనపు ఎస్పీ వీరారెడ్డి డీఎస్పీలు జె వెంకటేశ్వరరావు కృష్ణకిషోర్,సిఐ నాగభూషణం,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్ అప్పలనాయుడు,జిల్లాలోని ఎస్ఐలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు 5కే రన్

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి25, ప్రభాతవార్త:** ఎన్నికల్లో ఓటు హక్కుపై అవగాహన కల్పించేందుకు మంగళవారం 5కే రన్ నిర్వహిస్తున్నట్లు స్వీప్ సంస్థ నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని స్టేడియం గ్రౌండ్‌లో ఉదయం 7గంటలకు నిర్వహించే రన్‌లో కలెక్టర్ జి రవినాయక్‌తోపాటు జిల్లా అధికారులు కూడా పాల్గొననున్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఎక్కువ శాతం ఓటరు శాతం నమోదయ్యేలా జిల్లా అధికార యంత్రాంగం కృషి చేస్తున్నది. ఇందులో భాగంగా ఓటర్లకు అవగాహన కల్పించేందుకు పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు



**ఇటిక్యాల, మార్చి 25 ప్రభాతవార్త:** మండల పరిధిలోని మునగాల గ్రామానికి చెందిన సర్పంచ్ కొప్పుల జయలక్ష్మి లక్ష్మీనారాయణరెడ్డి బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి సోమవారం సాయంత్రం హైదరాబాద్‌లోని ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయనను కాంగ్రెస్ కండువా వేసి పార్టీలోకి మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ సాదరంగా స్వాగతించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ మాట్లాడుతూ త్వరలో జరిగే ఎంపి ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం పని చేయాలని వారికి సూచించారు. వారివెంట స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ జోగుల రవి, శ్యామ్‌రావు, ఇస్మాయిల్, యుగంధర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఉత్సాహంగా రంగుల పండుగ

- ఉమ్మడి జిల్లాలో సంబురంగా హోలీ వేడుకలు
- డీజే నృత్యాలతో యువత కేరింత
- ఆటాపాటలతో సంతోషంగా గడపిన చిన్నారులు



హోలీ వేడుకల్లో మంత్రి జూపల్లి

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి25, ప్రభాతవార్త:** హోలీ వేడుకలు ఉమ్మడి జిల్లాలో ఉత్సాహంగా నిర్వహించారు. ఆది వారం రాత్రి కామదహనం నిర్వహించిన ప్రజలు సోమవారం ఉదయం నుంచి రంగులు చల్లుకొని ఉత్సాహంగా సంబురాలు చేసుకున్నారు. మహబూబ్‌నగర్‌లో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో క్లాక్‌టవర్,హనుమాన్‌వీధి, జిల్లా గ్రంథాలయంగుండా పెద్ద ఎత్తున హోలీ సంబురాలు నిర్వహించారు.సహజ సిద్ధమైన రంగులు చల్లుకుంటూ అందరికీ పండు గ శుభాకాంక్షలు తెలిపారు. బీసీ సమాజ్ ఆధ్వర్యంలో ఎంవీఎస్ కళాశాల మైదానంలో హోలీ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ శ్రీనివాస్‌సాగర్ మాట్లాడుతూ పండుగ ప్రజలందరికీ సంతోషాన్ని వారి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరారు. అదేవిధంగా మహబూబ్‌నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. మున్సిపల్ సిబ్బందితోపాటు, కుటుంబ సభ్యులు, పట్టణ ప్రజలతో కలిసి ఉత్సాహంగా సంబురాలు నిర్వహించారు. అందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. జడ్చర్లలోని కాలనీల్లో ప్రజలు, చిన్నారులు ఉత్సాహంగా రంగుల పండుగను జరుపుకొన్నారు. సౌండ్ బాక్సులు పెట్టుకొని, డ్రమ్ముల్లో నీళ్ల ఏర్పాటు చేసుకొని రంగులు చల్లుకుంటూ, పాటలకు నృత్యాలు చేస్తూ సంబురంగా పండుగ జరుపుకొన్నారు. మహిళలు, చిన్నారులు ఆడిపాడి ఆనందంగా గడిపారు.



హోలీ సంబరాల్లో చిన్నారులు,యువకులు

# నడిగడ్డ కాంగ్రెస్‌లో నైరాష్యం

- గద్వాల కాంగ్రెస్ నేతల్లో కల్లోలం.
- జెడ్పీ చైర్మన్ సరిత, బండ్ల బ్రదర్స్ వర్గాలుగా విడిపోయిన కాంగ్రెస్
- అసెంబ్లీ ఎన్నికల్లో కలిశారు.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో విడిపోయారు.



సంపత్‌కుమార్ మాజీ ఎమ్మెల్యే, అలంపూర్



మాజీ ఎంపీ జగన్నాథం, అలంపూరు



డా.అబ్రహం మాజీ ఎమ్మెల్యే ,అలంపూరు



సరిత జడ్పీచైర్మన్ గద్వాల



బండ్ల రాజశేఖర్ రెడ్డి, గద్వాల కాంగ్రెస్



బండ్ల చంద్రశేఖర్‌రెడ్డి గద్వాల కాంగ్రెస్

**గద్వాల ప్రతినిధి,మార్చి 25, ప్రభాతవార్త:** నడిగడ్డ కాంగ్రెస్ పార్టీలో నైరాష్యం నెలకొన్నది. గద్వాల, అలంపూర్ నియోజక వర్గాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చెందిన తర్వాత అపార్టీ నాయకుల్లో భేదాభి ప్రాయాలు నెలకొన్నాయి. అలంపూర్ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఒంటరిగా అధిష్టానంతో పోరాటం చేస్తున్నారు. సిఎం రేవంత్‌రెడ్డిని ఇప్పటి వరకు సంపత్ అనేక సందంర్భాల్లో ఒక్కరే వెళ్లి కలిశారు మా నామకులను ఎందుకు తీసుకొని వెళ్ళలేదని మాజీ ఎంపీజగన్నాథం, మాజీ ఎమ్మె ల్యే డాక్టర్ అబ్రహం వర్గీయలు ప్రశ్నిస్తున్నారు. సంపత్ కుమార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన స్థానిక సంస్థల జడ్పిటీసి, ఎంపిటిసి, కౌన్సిలర్స్, ఎంపిపిలను పెద్దగాపట్టించు కోవడం లేదని వాళ్ళు ఆవేదన వ్యక్తం చేసున్నారు. ఇదిలా ఉండగా గద్వాల నియోజక వర్గంలు అదే తంతు కొనసాగుతుంది. జడ్పి చైర్మన్ దంపతులు సరిత, తిరుపతయ్య, బండ్ల సోదరులు చంద్రశేఖర్‌రెడ్డి, రాజ శేఖర్‌రెడ్డిల, ఆయన సలహాదారు వెం. నరేందర్‌రెడ్డి, సీఎంసోదరుడు తిరుపతి రెడ్డితో సహా మంత్రులు ,ఇతర మఖ్యనాయకులను కలస్తున్న సంద ర్భంలో ఎవరికి వారు వేరువేరుగా కలుస్తున్నారు. రెండు వర్గాలుగా విడిపోయినట్లు స్పష్టంగా కనిపిస్తున్నది. నియోజకవర్గం నాడు ఇద్దరు నేతలు కూడా బీఆర్ఎస్‌పార్టీలో కీలకపాత్ర పోషించారు. ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి ఏకపక్ష ధోరణితో తమను అడుగడుగునా అవమా నాలు,అణచివేతకు గురిచేస్తున్నారని పలుసందర్భాల్లో బాహా టంగానే చెప్పుకున్నారు. ఇద్దరు అసెంబ్లీ ఎన్నికల ముందు ఒకేతాటిపైకి వచ్చి బిఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. గద్వాలలో బంగ్లా ఆది పత్య రాజకీయాలకు చెక్ పాడతామని శపథం చేశారు. మమ్మల్ని ముందుకు దొబ్బి సుమారు 45 కోట్ల రూపాయలు బండ్ల సోదరులు ఖర్చు పెట్టించి నేడు ప్రత్యేక వర్గం పెట్టడం ఎంతవరకు న్యాయమని జడ్పి చైర్మన్ అయినా సరిత అసెంబ్లీకి పోటీ చేస్తామని ముందుకు వస్తే మేము పోటి నుండి తప్పుకున్నామని లేకుంటే మా తమ్ముడు రాజ శేఖర్ రెడ్డి కానీ లేకుంటే చంద్రన్న భార్య మాజీ మార్కెట్ చైర్మన్ లక్ష్మీ దేవమ్మ పోటీ చేసే వారని బిసి ఆర్ బీఆర్ఆర్ వర్గీయులు అంటున్నారు.ఐక్యంగా బంగ్లా నాయకులనుఢీ కొట్టిన ఇద్దరు నాయకులు అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం ఎవరిదారి వారిదే అన్న రీతిలో వెళ్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల వరకు భాయి భాయి అని కలిపిన నేతలు చేతులు నేడు ఒకరిపై మరొకరు ఆదిపత్యం కోసం పోటీ పడుతున్నారు. గతంలో ఒకేవేదికపై కనిపించిన వారు నేడు వేరు వేరుగా వేదికలను పంచుకుంటూ కార్యక్రమాలు నిర్వహిస్తుండడం చర్చనీయంశంగా మారింది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇద్దరు నేతలు కూడా తిరుగుబాటు చేయడంతో అప్పటి వరకు సబబుగా ఉన్న గద్వాల రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి.గద్వాల రాజకీయాల్లో సుదీర్ఘ ప్రస్థానం ఉన్న డీకే బంగ్లా, మరోవైపు సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న బండ్ల కృష్ణమోహన్‌రెడ్డితో అసెంబ్లీ ఎన్నికల్లో తలపడేందుకు సిద్దమయ్యారు. వీరిని ఢీకొట్టాలంటే ఎన్నికల్లో ప్రత్యేక వ్యూహం అవసరమని బీసీ నినాదాన్ని తెరమీదకు తీసుకొచ్చారు. గద్వాలలో అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారుల బదిలీ ప్రక్రియ మొదలైంది.ముఖ్యంగా డీఎస్పీ, సిఐ,ఎస్ఐల బదిలీల కాడ ఇరువురు నేతల మధ్య అభిప్రాయబేధాప్రాయాలు వచ్చినట్లు సమాచారం. ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరికలు. కార్యక్రమాల్లో ఇరువర్గాల నేతల మధ్యవైరుద్యాలు బహిర్గత మయ్యాయి. ముఖ్యంగా గద్వాల మున్సిపాలిటీ చైర్మన్ బీఎస్ కేశవ్, మరో 16 మంది కౌన్సిలర్లు బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం విధితమే. వీరందరు కూడా జెడ్పిచైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య ఆధ్వర్యంలో మంత్రి జూపల్లికృష్ణారావు సమక్షంలో చేరారు.ఈ సందర్భంలో బండ్ల చంద్రశేఖర్‌రెడ్డి కనిపించకపోవడం పై పెద్ద ఎత్తున చర్చ జరిగింది. తాజాగా శనివారం బండ్ల చంద్రశేఖర్ రెడ్డి మాజీ జడ్పిచైర్మన్ భాస్కర్, ధరూరు ఎంపీపీ మున్నీబేగం, సీనియర్ నాయకుడు కౌన్సిలర్ శంకర్, మరికొంత మంది ఎంపీటీసీలు, నాయకులతో కలిసి ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ అభ్యర్థి మన్నె జీవన్‌రెడ్డిని ప్రత్యేకంగా కలవడం, ఇక్కడ జెడ్పిచైర్‌పర్సన్ సరిత లేకపోవడం పై కూడా మరోసారి చర్చకు తావిచ్చింది. కాంగ్రెస్ పార్టీలో ఇరునేతల మధ్య నెలకొన్న వర్గ విభేదాలు టీకప్పులోతుఫాను మాదిరిగా ముగుస్తాయా? లేక గతంలో బీఆర్ఎస్‌లో కొనసాగిన మాదిరి ఆధిపత్యపోరుకు దారి తీస్తాయా? అన్నది వేచిచూడాలి. గద్వాల మున్సిపల్ చైర్మన్, కౌన్సి లర్లు సీఎం సమక్షంలో పార్టీలో చేరాలి అనుకున్నారు. సీఎం అందు బాటులో లేకపోవడంతో ఆకస్మాత్తుగా మంత్రి జూపల్లి సమక్షంలో చేరడం జరిగింది.నేను నియోజకవర్గ ఇంచార్జి బాధ్యతలు నిర్వర్తి స్తున్నందున అందరినీసమన్వయం చేసుకుంటూ వెళ్తున్నాను. మా మధ్య ఎలాంటి విభేదాలు,వర్గాలు లేవనిఒక వైపు చైర్మన్ సరిత,ఆమె భర్త తిరుపతయ్యాలు అంటుండగా, మరోవైపు బండ్ల సోదరులు వారి వర్గీయులు మాత్రం ప్రత్యేక వర్గంగాఉండి రాజకీయం చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నారు అనేప్రచారం జరుగుతుంది.తమ కున్న పరిచయాలలోవీరిని అన్ని తామైరాజకీయంగా గట్టి పునాది వేస్తే తన మాటను బేఖాతరు చేస్తుండడంపట్ల సదరు నేతచంద్రశేఖర్‌రెడ్డి తీవ్ర మనస్తాపానికి గురయ్యాడని పలువురి ద్వారా తెలుస్తుంది.ఈ కారణంగా నేగత కొంతకాలంగా దూరంగా ఉంటున్నా రనే ప్రచారం సాగుతుంది. ఇదిలా ఉండగా మరోవైపు పార్టీలో తామే ముఖ్య నేతలమని, తాముఎన్నికల్లో పోటి చేసిసొంత ఆస్తులను అమ్ముకుని పెద్దఎత్తున డబ్బులు ఖర్చు పెట్టడమే కాకుండా రాజకీ యంగా అన్ని రకాల త్యాగాలు చేశామని మరోనేత అంతర్గత చర్చల లో అక్కడక్కడ చెబుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఇరువురు నేతల మధ్య అంతరం పెరుగుతుందని పార్టీనేతలే చర్చించుకుంటుండడం విశేషం. అయితే ఈ రెండువర్గాలతో జిల్లా మంత్రిజూపల్లి కృష్ణారావు, ఇంచార్జి మంత్రి దామోదర రాజనర్సింహలవద్ద రాజీ చర్చలు జరగనున్నట్లు సమాచారం. నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి డా.మల్లురవి కూడా రెండు వర్గాలను కలిపినందుకు తీవ్రంగా కృషి చేస్తున్నట్లు సమాచారం.

## విద్యార్థుల జీవితాల్లో రంగుల వెలుగులు నిండాలి: డీఈఓ గోవిందరాజులు


ఉపాధ్యాయులతో హోలీ సంబురాలు నిర్వహించుకుంటున్న డీఈఓ

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 25 ప్రభాతవార్త:** విద్యార్థులు చదువుతో పాటు సమాజంపై పూర్తి అవగాహన కల్పిస్తూ విద్యార్థుల జీవితాల్లో రంగుల వెలుగులు నింపి వారి సంపూర్ణ ఎదుగుదలకు ఉపాధ్యాయులు అక్షరాలతో రంగులు వేయాలని జిల్లా విద్యాశాఖాధికారి గోవిందరాజులు అన్నారు. సోమవారం హోలీ పర్వదినాన్ని పురస్కరించుకొని నాగర్ కర్నూల్ జిల్లా పండిత పరిషత్ ఉపాధ్యాయులు డీఈఓ గోవింద రాజులుకు రంగులు పూస్తూ హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఆయన హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఏ రకమైన వృత్తిలో రాణించాలన్న ఆ వ్యక్తిని తీర్చిదిద్దేదిఉపాధ్యాయులేనని, ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనదన్నారు. కార్యక్రమంలో రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు జగదీష్, నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాఉలు తదితరులు ఉన్నారు.

## ఘనంగా హోలీ సంబురాలు



హోలీ సంబురాల్లో ఆర్యవైశ్య మహాసభ, వాసవీక్లబ్, అవోపా క్లబ్‌ల సభ్యులు

**కల్వకుర్తి, మార్చి 25 ప్రభాతవార్త:** రంగుల కేళీ హోలీ పండుగ సంబురాలు సోమవారం కల్వకుర్తి పట్టణంతో పాటు మండలంలో ఆర్యవైశ్య మహాసభ, వాసవీక్లబ్, అవోపా క్లబ్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయం నుంచి కల్వకుర్తి పట్టణంలోని ప్రధాన రహదారుల వెంట బైక్ ర్యాలీ నిర్వహించి ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని డీజే ఆటపాటలతో నృత్యాలు చేస్తూ సంబురాల్లో మునిగారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జూలూరి రమేష్‌బాబు, నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అదనపు ప్రధాన కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, పొలిటికల్ డిస్టిక్ చైర్మన్ వాస శేఖర్, వాసవీక్లబ్ అధ్యక్షులు చిదిరే శ్రీనివాస్, కోశాధికారి దుగ్గి అశోక్, అవోపాఅధ్యక్షులు సతీష్‌గుప్త, రైస్ మిల్లర్స్ సమన్వయకర్త కందీ ప్రవీన్, కొండూర్ కృష్ణయ్య, గందే రవి, జూలూరి సత్యనారాయణ, నీలలింగం, గోవింద శ్రీనివాస్, ప్రకాష్, గోవింద్‌కృష్ణయ్యతో పాటు పెద్దసంఖ్యలో ఆర్యవైశ్య సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి జన్మదిన వేడుకలు




**కల్వకుర్తిరూరల్, మార్చి 25 ప్రభాతవార్త:** ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి జన్మదిన వేడు కలను తాలూకా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అనిల్‌గౌడ్ ఆధ్వర్యంలో కార్యకర్తలు, నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి పేరిటఏర్పాటు చేసిన కేక్‌ను అనిల్ గౌడ్, నాయకులు, కార్యకర్తలతో కలిసి కట్ చేసి అందరికి తినిపించి సంబురాలు చేసుకున్నారు. రాఘవేందర్‌రెడ్డి చేపట్టిను సేవలను కొనియాడారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు నంబు ఇస్తారి, సర్పంచ్ జూలూరి వెంకటేశ్వర్లు, నాయకులు సంతోష్, ఐలేన్, సతీష్, శేఖర్, ఇస్లావత్ శంకట్, కురుమూర్తి, నరేష్, అజయ్, శంకర్, కిరణ్, మహేష్, వెంకటేష్, ప్రశాంత్, శ్రీమాన్, బాబు, చంద్రయ్య, రాకేష్, వెంకటయ్య, మల్లేష్, హన్మంతు, యాదయ్య తదతరులు ఉన్నారు.

## పెంచిన టెట్ ఫీజులు ప్రభుత్వం తగ్గించాలి


సామాజిక కార్యకర్త డా. ప్రేమ్‌కుమార్

**ఇటిక్యాల, మార్చి 25 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన టెట్ ఫీజులను తగ్గించి నిరుద్యోగులను ఆదుకోవాలని డా. ప్రేమ్‌కుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గతంలో 200 రూపాయలు ఉన్న ఫీజును వెయ్యి రూపాయలకు పెంచి, రూ. 300ల రూపాయలు ఉన్న ఫీజులు 2 వేల రూపాయలకు పెంచారని 2 పేపర్లకు 2 వేల రూపాయలకు టెట్ అర్హత ఫీజులు పెంచారని వాటిని తగ్గించి గతంలో ఉన్నట్లే 200 రూపాయలు, 300 రూపాయలుగా పరీక్ష ఫీజును ప్రభుత్వం నిర్ణయించి నిరుద్యోగులను ఆదుకోవాలని సామాజిక కార్యకర్త డా. ప్రేమ్‌కుమార్ ప్రభుత్వాన్ని కోరారు.

## కుంభం పుల్లారెడ్డికి శ్రద్ధాంజలి ఘటించిన ఎమ్మెల్యేలు



**మక్తల్, మార్చి 25 ప్రభాతవార్త :** హైద్రాబాద్‌లో నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కుంభం శివకుమార్‌రెడ్డి తండ్రి, నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణికరెడ్డి తాత కీ॥శే॥ కుంభం పుల్లారెడ్డి (రిటైర్డ్ ఐఎఎస్) చిత్రపటానికి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఎమ్మెల్యేతో పాటు జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర యువజన అధ్యక్షులు శివసేనరెడ్డి, నర్వమండల అధ్యక్షుడు చెన్నయ్యసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈదమ్మ జాతరలో ఘర్షణలకు తావిస్తే కేసులు

### -భూత్పూర్ పోలీస్ ఎస్సై శ్రీనివాసులు



**భూత్పూర్, మార్చి 25, ప్రభాతవార్త:** ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎలాంటి ఘర్షణలు, మతతత్వ విద్వేషాలు, రాజకీయ గ్రూపు తగాదాలకు తావిస్తే వారిపై కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షిస్తామని భూత్పూర్ పోలీస్ ఎస్సై శ్రీనివాసులు హెచ్చరించారు. భూత్పూర్ మండలం మద్దిగట్ల గ్రామంలో జరుగుతున్న ఈదమ్మ జాతర సందర్భంగా అన్ని రకాల బందోబస్తు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. గ్రామంలో గ్రూపు తగాదాలు జరిగే అవకాశాలున్నందున ఎస్సై ఈ హుకుం జారీ చేశారు. ఎవరేని గ్రూపు తగాదాలు రెచ్చగొట్టి సామాన్య ప్రజలకు ఇబ్బంధులు కల్గిస్తే ఊరుకునేది లేదని ఆయన స్పష్టం చేశారు. ఎలక్షన్ కమిషన్ నియమావళికి విరుద్ధంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

## కళ్యాణం కమనీయం..

- వైభవంగా వట్టెం వెంకన్న కళ్యాణం
- మార్మోగిన హరినామస్మరణ
- శ్రీవారి సన్నిధిలో మల్లు రవి , ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ,



కళ్యాణ క్రతువు నిర్వహిస్తున్న అర్చకులు

**బిజినేపల్లి, మార్చి 25 ప్రభాతవార్త:** వట్టెం శ్రీ వెంకటేశ్వరస్వామి వారి కళ్యాణం కమనీయంగా హరినామస్మరణ మధ్య అత్యంత వైభవంగా జరిగింది. వార్షిక బ్రహ్మోత్స వాలలో సోమవారం శ్రీవారి కళ్యాణం వైభవంగా జరిగింది. శ్రీవారి కళ్యాణంలో ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి, ఎమ్మెల్యే డా. రాజేష్‌రెడ్డి, మాజీఎంపి మల్లురవి పాల్గొన్నారు. వెంకటేశ్వరస్వామి దివ్యకళ్యాణం కనులారా చూసేందుకు భక్తులు ఉమ్మడి జిల్లా నుండి పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కళ్యాణోత్స వం కార్యక్రమానికి సండడి రంగారెడ్డి సోదరులు, అనంత నరసింహారెడ్డి దంపతులు, ఉప్పల కృష్ణయ్య దంపతుల స్వగృహాల నుండి కళ్యాణ తలంబ్రాలు, పట్టువస్త్రాలను మేళతాళాతో, భజనపాటలతో భక్త జనసందోహంతో ఊరేగింపుగా కళ్యాణ వేదికకు తీసుకువచ్చారు. స్వామి అమ్మవార్లను ప్రత్యేకగా అలంకరించి వేద పండితులు మంత్రోచ్చరణ మధ్యస్వామివారి కళ్యాణమహోత్స వం నిర్వహించారు. దేవస్థానాచార్యులు సముద్రాల శ్రీమన్నారాయణచార్యులు, ప్రధానార్చకులు ప్రసాదాచార్యులు ఆధ్వర్యంలో అర్చక బృందం శ్రీవారి కళ్యాణ సన్నివేశాలను అద్భుతంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్స వంలో విశ్వక్సన ఆరాధన, పుణ్యావచన, రక్షాబంధనం, యజ్ఞోపవీతధారణ, మధుపర్కం, కన్యాదానం, మాంగళ్యధారణం, మాలమార్పిడి, తలంబ్రాలు, వారనంమాయురం, ఆశీర్వాదం, తీర్థప్రసాదాల గోష్టి, ఏదమంత్రోచ్చరణాల మధ్య, బాజాభజంత్రీలు, మంగళ వాయిద్యాల మధ్య ప్రత్యేకంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం, ప్రసాదం, శ్రీవారి కళ్యాణ తలంబ్రాలు పంపిణీ చేశారు. కుమారి దీక్ష భారత నాట్య ప్రదర్శన, భజన బృందం గేయాలు ఆహుతులను అలరించాయి. చైర్మన్ అనంత నరసింహారెడ్డి, వ్యవస్థాపక సభ్యులు సండడి ప్రతాప్‌రెడ్డి, ఉప్పల కృష్ణ్య, బుచ్చయ్య, నరెందర్‌రెడ్డి, సురెందర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, బండారు రాజశేఖర్, శ్రీరామ్‌రెడ్డి, బాదం కృష్ణయ్య, పాండురంగారెడ్డి, దేవేందర్‌రెడ్డి, కొర్తచంద్రారెడ్డి, భాస్కరాచారి, జక్‌పాల్‌రెడ్డి, గుబ్బ సత్యనారాయణ, కృష్ణారెడ్డి, శ్రీనివాసులు, వెంకటనారాయణ, రామకృష్ణ, రాంతేజ పాల్గొన్నారు.


కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మల్లురవి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ


కళ్యాణ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

## రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు


బీఆర్ఎస్ పార్టీ నుంచి దాదాపు 70 మందితో కాంగ్రెస్ పార్టీలో చేరిక

**రేవల్లి మార్చి 25 ప్రభాతవార్త:** రేవల్లి మండల పరిధిలోని చెన్నారం గ్రామం నుంచి పార్టీలో చేరారు. సోమవారం గాంధీ భవనంలో తెలంగాణ స్టేట్ ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ జిల్లేల చిన్నారెడ్డి ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా రేవల్లి (మండలం)చెన్నారం గ్రామం నుండి 70 మంది టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మాజీ జడ్పీటీసీ ఆర్ రాజేశ్వర్ రెడ్డి, చెన్నారం మాజీ సర్పంచ్ భాస్కర్ రావు, ఎంపీటీసీ వల్లమ్మ శాంతయ్య, బందెల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బంకలగిరిబాబు, మేస్త్రి గుణగంటి శ్రీనివాసులు, బంకల రాములు, బంకల రాజు, బండారు బుచ్చన్న , ఆంజనేయులు, బాలయ్య, మహేష్, బంకల కుర్మయ్య, పరుశరాముడు, బంకల రాజు, కార్యకర్తలు తదితరులు కాగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా అలివేలుమంగతాయారు తిరుకళ్యాణ మహోత్సవం

- మన్యంకొండలో కొనసాగుతున్న అమ్మవారి బ్రహ్మోత్సవాలు
- వేలాదిగా తరలివచ్చిన భక్తులు
- ఘనంగా హనుమత్‌వాహనసేవ
- నేడు అమ్మవారి అశ్వవాహనసేవ


మన్యంకొండలో అమ్మవారిని కళ్యాణమండపం వద్దకు తీసుకవస్తున్న పురోహితులు

**దేవరకద్ర, మార్చి 25 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీ అలివేలుమంగతాయారు తిరుకళ్యాణ మహోత్స వాన్ని సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ నెల 23న అమ్మవారి భ్రహ్మోత్స వాలు ప్రారంభమయ్యాయి. అందులో భాగంగానే అమ్మవారి భ్రహ్మోత్స వాలలోని ప్రధాన ఘట్టమైన తిరుకళ్యాణ మహోత్స వాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. అషేశజనావళి తిలకిస్తుండగా అమ్మవారి కళ్యాణ మహోత్స వం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాంప్రదాయ రీతిలో పలు పూజా కార్యక్రమాలను కన్నులపండువలా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా దేవస్థానంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థానం చుట్టూ అమ్మవారిని శేష వాహనంపై పెట్టుకొని ప్రదిక్షణలు నిర్వహించారు. అనంతరం సన్నాయి వేయిధ్యాలు, పురోహితుల వేధమంత్రాలు, భక్తుల హరినామశ్చరణల మధ్య దేవస్థానంముందున్న కళ్యాణమండపంవరకు శేషవాహనంపై ఊరేగింపుగా తీసుకవచ్చారు.


అలివేలుమంగతాయారు తిరుకళ్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్న పురోహితులు



**నయనానందం.. అమ్మవారి కళ్యాణం:** అనంతరం దేవస్థానం ముందు శోభాయమానంగా అలంకరించిన కళ్యాణమండపంలో అమ్మవారి తిరుకళ్యాణమహోత్స వాన్ని దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధనకుమార్, అళహరి రామకృష్ణ, ఈఓ శ్రీనివాసరాజు, పురోహితుల అధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా పురోహితుల వేధమంత్రాల మధ్య అమ్మవారి మంగళసూత్రధారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి మంగళసూత్రధారణను భక్తులు కనులారా తిలకించి భక్తి పారవశ్యంతో పులకించిపోయారు. దీంతో కళ్యాణమండపం భక్తుల హరినామశ్చరణతో మారు మోగింది. అలాగే ఆచారం ప్రకారం స్వామి దంపతులకు ముత్యాలతో కూడిన తలంబ్రాలతో తలంబ్రాల ఘట్టాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి దంపతులను రకరకాల పూలు, వివిధ బంగారు ఆభరణాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. తిరుకళ్యాణమహోత్స వం అనంతరం స్వామి దంపతులను శేష వాహనంపై మళ్ళీదేవస్థానంలోని గర్భగుడిలోకి ఊరేగింపుగా తీసుకెళ్ళారు. అక్కడ అమ్మవారికి వివిధ పూజలను నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్, అళహరి రామకృష్ణ, ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేశ్, నరసింహ్మయ్య, పాలకమండలి సభ్యులు, వివిధ గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, పర్యవేక్షకుడు నిత్యానందచారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవస్థానం వద్ద భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉత్స వాల సందర్భంగా అమ్మవారి దేవస్థానాన్ని రంగురంగుల విధ్యుత్ బల్బులతో ముస్తాబు చేశారు.

**అమ్మవారికి భక్తుల పూజలు:** మన్యంకొండ శ్రీ అలివేలుమంగతాయారు దేవస్థానంలో అమ్మవారి ఉత్స వాల సందర్భంగా సోమవారం భక్తులు వివిధ పూజలు నిర్వహించారు. అమ్మవారి తిరుకళ్యాణ మహోత్స వాన్ని పురస్కరించుకొని జిల్లా నలుమూలల నుండి భక్తులు మన్యంకొండకు అధికసంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా దేవస్థానంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. సామూహిక కుంకుమార్చన పూజలు నిర్వహించారు. దేవస్థానం ముందున్న ధ్వజస్థంభం వద్ద వివిద పూజలు నిర్వహించారు. భక్తులతో అలివేలుమంగతాయారు దేవస్థానం కిక్కిరిసిపోయింది.

**హనుమత్‌వాహనంపై ఊరేగిన అమ్మవారు:** మన్యంకొండ శ్రీ అలివేలు మంగతాయారు దేవస్థానంలో ఆదివారం రాత్రి అమ్మవారి హనుమత్ వానసేవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సేవ హనుమత్ వాహనంపై అమ్మవారిని ఊరేగించారు. ఉత్స వాల సందర్భంగా ఈ కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం గర్భగుడి నుండి దేవస్థానం ముందున్న కళ్యాణ మండపం వరకు అమ్మవారి సేవను నిర్వహించారు. పురోహితుల వేధ మంత్రాలు, సన్నాయివాయాధ్యాలు, భక్తుల హరినామశ్చరణ, కాగడాల వెలుతురులో అమ్మవారి సేవ ముందుకు కదిలింది. ఈ సేవను చూసి భక్తులు భక్తిపారవశ్యంతో పులకరించిపోయారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, తదితర పూజలను నిర్వహించారు. అనంతరం అమ్మవారిని మళ్ళి గర్భగుడిలోకి తీసుకెళ్ళారు. అక్కడ కూడ వివిద పూజలను నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. మన్యంకొండలో అమ్మవారు హనుమత్‌వాహనంపై ఊరేగుతూ అలంకరణలో భక్త కోటికి దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్, అళహరి రామకృష్ణ, ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేశ్, నరసింహ్మయ్య, పాలకమండలి సభ్యులు, పర్యవేక్షకుడు నిత్యానందచారి తదితరులు పాల్గొన్నారు.

**నేడు అమ్మవారి అశ్వవాహనసేవ:** మన్యంకొండ శ్రీ అలివేలుమంగతాయారు భ్రహ్మోత్స వాలలో భాగంగా మంగళవారం రాత్రి అమ్మవారి అశ్వవాహనసేవ పూజా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని అశ్వవాహనంపై ఊరేగిస్తారు.


స్వర్ణాభరణ అలంకరణలో అలివేలుమంగ, వెంకటేశ్వరస్వామివారు


అమ్మవారి తిరుకళ్యాణమహోత్సవానికి హాజరైన భక్తులు

## అత్మకూర్ రెవిన్యూ డివిజన్ సాధనే లక్ష్యం

- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి


మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**ఆత్మకూర్, మార్చి 25, ప్రభాతవార్త:** నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా మూడు ముక్కలైన ఆత్మకూరు పట్టణాన్ని రెవెన్యూ డివిజన్‌గా చూడ డమే తన లక్ష్యమని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి వెల్లడించారు. మంగళవారం రోజు హైదరాబాదులోని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసంలో ప్రత్యేక సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆత్మకూర్ అమరచింత మండలాలను అభివృద్ధి చేసే విషయంపై ముఖ్య మంత్రితో తెచ్చినట్లుగా ఎమ్మెల్యే ప్రభాతవార్తకు వెల్లడించారు ఈ మేరకు మంగళవారం ఎమ్మెల్యే ప్రభాతవార్తతో ఫోన్లో మాట్లాడుతూ ఎన్నికల హామీలలో ప్రధానమైన టువంటి ఆత్మకూర్ పట్టణాన్ని రెవున్యూ డివిజన్ గా ఏర్పాటుచేసి ఆత్మకూర్ నుండి రేచింతల వరకు డబుల్ రోడ్డు బిటి రోడ్డు నిర్మాణాన్ని తక్షణమే చేపట్టేందుకు చర్యలు తీసుకోవల్సిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విన్న వించినట్లుగా ఎమ్మెల్యే తెలిపారు. అంతేకాకుండా అమ రచింత నియోజకవర్గ కేంద్రంగా ఆత్మకూర్ఒక వెలుగు వెలిగినప్పటికీ ప్రస్తుతం మాత్రం ఆత్మకూర్‌లో కనీస సౌకర్యాలుకూడా కరువు అవడం విచారకరమని ఆయన అన్నారు. ఆత్మకూర్ చుట్టుపక్కల గ్రామాలలో ఉన్నత విద్యను అభ్యసించేందుకు యువతపడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఆత్మకూర్ పట్టణంలో బీసీ కళాశాల ఏర్పాటుకు చర్యలు తీసుకో వాల్సిందిగా ఎమ్మెల్యే దృష్టికి ఇచ్చి నట్లుగా ఆయన వెల్లడించారు. ప్రతి ఎన్నికల్లో ఆత్మకూర్ రెవెన్యూ డివిజన్ సాధన ఒక ఎన్నికల హామీగానే మిగిలిపోయిన నేపథ్యంలో ప్రస్తుతం మాత్రంతాను రెవెన్యూ డివిజన్ సాధించే వరకు విశ్రమించబోనని ఎమ్మెల్యే వెల్లడించారు. అంతేకాకుండా ఆక్మకూర్ అమరచింత పట్టణాల్లో యువత కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి అభివృద్ధిలో అగ్రగామిలా నిలిపేందుకు తనవంతు శక్తివంతన లేకుండా కృషి చేస్తానని ఎమ్మెల్యే వెల్లడించారు.

## ఎంపీ అభ్యర్థి మల్లురవికి మద్దతు తెలిపిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ


మల్లురవిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 25 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లురవి సోమవారం హైదరాబాద్‌లో నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి, ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డిల నివాసానికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిశారు. రాబోయే ఎంపీ ఎన్నికల్లో సంపూర్ణ మద్దతు తెలుపాలని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను కోరారు. పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో ఖచ్చితంగా గెలిపించుకునే విధంగా తమ సహయ సహకారాలు ఉంటాయన్నారు. అనంతరం మల్లురవిని శాలువాలతో సన్మానించారు.

## రోడ్లపై మురికి నీరు.. పట్టించుకోని గ్రామపంచాయతీ అధికారులు

**మల్దకల్ మార్చి 25 ప్రభతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని డ్రైనేజీ మురికినీరు అంతా గద్వాల్ ఐజ ఆర్ అండ్ బి రోడ్డుపై మురికి నీరు పారుతుంది. రోడ్డుపై వచ్చే వాహన చోదకులు మురికి కంపు వాసనతో వెదజల్లడం వల్ల అనారోగ్యాలకు దారితీస్తుంది. పేరుకే మేజర్ గ్రామపంచాయతీ అభివృద్ధిలో మాత్రం వెనుకబడి ఉంది. గ్రామ పంచాయతీ అధికారులు పట్టించుకోవడం వల్ల మురికి వాసనతో వచ్చి పోయే వాహనాలులో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. ఇటీవల గ్రామపంచాయతీ సర్పంచ్ పదవి కాలం ముగియడంతో గ్రామ పంచాయతీకి ప్రత్యేక అధికారి, గ్రామ కార్యదర్శి ఉన్నప్పటికీ వారు కూడా చూసి చూడనట్లు ఉన్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికి మూడుసార్లు రోడ్డుపై మురికి నీరు ప్రవహిస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది కూడా పట్టివచుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే రోడ్డుపై మురికి నీరును అరికట్టి తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

## విరబూసిన సీతా అశోక

### తెలంగాణలో కేవలం సలేశ్వరంలో మాత్రమే లభించే మొక్క


సీతా అశోక పుష్పం

**జడ్చర్ల, మార్చి 25 ప్రభాతవార్త:** జడ్చర్లలోని డా. బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అభివృద్ధి చేస్తున్న తెలం గాణ బొటానికల్ గార్డెన్‌లో అరుదైన సీతా అశోక చెట్టు పుష్పించిందని గార్డెన్ సమన్వయకర్త డా. సదాశివయ్య తెలిపారు. శాస్త్రీయంగా దీన్ని సరాక అశోక అంటారని, ఈ చెట్టులోని ప్రతి భాగము ఔష దమేనని దీని నుండి అసోకారిస్టము అనే మందు తయారు చేస్తారన్నారని ఆయన వివరించారు. దీనిని స్త్రీ సంబంధ వ్యాధులు నయంకావడానికిఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ చెట్టుకు పురాణేతిహాసాల్లో చాలా ప్రాధాన్యత ఉందన్నారు. బుద్ధుడు అశోకచెట్టు కింద జన్మించాడని, మహా వీరుడు అశోకవనంలో సన్యాసం స్వీకరించాడని ప్రతీతి. రామాయణంలో సీతాదేవిని అశోకవనంలో రావణుడు బంధించాడని ప్రస్తావించినట్లు చెప్పా రు. అంతేకాక ఈ చెట్టు ఎక్కడ ఉంటే అక్కడశోకము ఉండదని అంటారు. అందుకే అశోక అని దీనికి పేరొచ్చిందని తెలిపారు. ఈ మొక్కలను యోగి వేమన విశ్వవిద్యాలయం లీడ్ బొటానికల్ గార్డెన్ నుండి సేకరించామని తెలిపారు. అంతరించి పోతున్న మొక్కల జాబితాలో కూడా ఇది ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కేవలం సలేశ్వరం అడవుల్లో మాత్రమే పెరుగు తుందని సదాశివయ్య తెలిపారు.

## యువకుడి మృతి


శ్రీకాంత్ (ఫైల్)

**ఖిల్లా ఘణపురం, మార్చి 25, ప్రభాతవార్త:** బావిలో ఈత కొడుతూ యువకుడు మృతి చెందిన సంఘటన సోమవారం మండలంలో చోటుచేసు కుంది. ప్రత్యక్ష సాక్షులు బంధువుల కథనం ప్రకారం మామిడి మాడ గ్రామా నికి చెందిన గూడెం శ్రీకాంత్ 23 సంవత్స రములు హెూలీ పండుగ సందర్భంగా సంబరాలు చేసుకుని ఈత కొట్టడానికి మిత్రులతో కలిసి నేరేడు చెరువులో ఉన్న గుండు బావిలో ఈత కొడు తూ బావి అడుగులో ఉన్న మట్టి తేవడానికి బావి లోపలికి పోయాడు ఊపిరి ఆడక పోవడంతో మృత్యువాత పడ్డాడు ఎంతసేపటికి పైకి రాకపోవడంతో తోటి మిత్రులు బావి లోపలికి వెళ్ళిమృత్యుడిని పైకి తీసుకువచ్చారు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు చెప్పారు.

## గ్రామ గ్రామాన హోలీ సంబరాలు



**చిన్నచింతకుంట, మార్చి 25 ప్రభాతవార్త:** హోలీ పండగను సోమవారం మండల ప్రజలు సంతోషంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లోని యువత, చిన్నారులు ఉదయం నుంచే రంగు కలిపిన సీసాలతో ఆయా కాలనీలలో ఒకరిపై ఒకరు రంగు చల్లుకుంటూ కేరింతలతో ఉల్లాసంగా జరుపుకున్నారు ముఖ్యంగా యువకులు రంగులను చల్లుకొని హోలీ సంబరాలను ఆనందంగా జరుపుకున్నారు. మండలంలో హోలీ సంబరాలను ప్రశాంతంగా జరుపుకున్నారు.



హోలీ సంబరాల్లో చిన్నారులు



హోలీ సంబరాల్లో పాల్గొన్న మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మిరెడ్డి





హోలీ సంబరాలు చేసుకుంటున్న యువకులు

# ఘనంగా హోలీ సంబరాలు





**మక్తల్,మార్చి 25 ప్రభాతవార్త:** పట్టణంలోని పడమటి ఆంజనేయస్వామి దేవాలయం రామ్‌లీలా మైదానంలో విశ్వహిందూ పరిషత్, పలు హిందూ సంఘాల ఆధ్వర్యంలో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మిరెడ్డి హోలీ సంబరాల్లో పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు. పట్టణంలోని పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు హోలీ వేడుకలు ఆనంద ఉత్సవాల మధ్య జరుపుకున్నారు. మక్తల్ పట్టణము, పరిసర గ్రామాల్లో పిల్లలు, పెద్దలు, విద్యార్థులు, యువకులు, మహిళలు వివిధ ధార్మిక సంస్థల సభ్యులు, అధికారులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులందరూ కూడా ఆనందోత్సవాలలో ప్రశాంత వాతావరణంలో హోలీ ఉత్సవాలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఒకరినొకరు రంగులు చల్లుకొని హోలీ పర్వదిన శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఘనంగా హోలీ సంబరాలు జరుపుకున్నారు.

**మహ్మదాబాద్, మార్చి 25 ప్రభాతవార్త:** మహ్మదాబాద్ మండల కేంద్రంతో పాటు వెంకటరెడ్డిపల్లి, కంచనపల్లి, ముకర్లబాద్, నంచర్ల, గాదిర్యాల్ తదితర గ్రామాల్లో హోలీ పండగ సంబరాలు సంపన్నుల నుండి సామాన్యుల వరకు రకరకాల రంగులు చల్లుకుంటూ బాజా బజంత్రీలతో నృత్యాలు చేసుకుంటూ హోలీ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.

**ఆత్మకూర్,మార్చి 25, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఆత్మకూరు పట్టణంతో పాటుగా మండలంలోని వివిధ గ్రామాలలో సోమవారం రోజు హెూలీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు దేశవ్యాప్తంగా హెూలీ సంబరాలు జరుపుకుంటున్న సందర్భంగా మంగళవారం రోజు ఆత్మకూరు పట్టణంలోని ప్రధాన వీధులలో యువకులు కేరింతలు కొడుతూ ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హెూలీ సంబరాలు జరుపుకున్నారు. ఆత్మకూర్ తో పాటుగా మండలంలోని కత్తేపల్లి రేచింతల ఆరేపల్లి దంపల్లి తదితర గ్రామాలలో యువకులు చిన్నా పెద్ద తారతమ్యం లేకండా ఒకరిపై ఒకరు రంగులు జల్లుకుని హెూలీ వేడుకలు జరుపుకున్నారు. పట్టణంలో మాత్రం హెూలీ వేడుకలు జరుపుకుంటూ యువత డిజె సౌండ్స్ లతో నృత్యాలు చేసుకుంటూ రంగులు చల్లుకొని ఒకరినొకరు ఆలింగణం చేసుకోవడం వశేషం హెూలీ వేడుకలను దృష్టిలో పెట్టుకొని ఆత్మకూరు సీఐ మహేశ్వరావు ఎస్సై తదితరులు ప్రత్యేక పోలీస్ పహరా ఏర్పాటు చేశారు.

**వెల్దండ, మార్చి 25 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో హోలీ సంబురాలను ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఉదయం నుంచి గ్రామస్తులు చిన్న, పెద్ద అనే తేడా లేకుండా రంగులు చల్లుకున్నారు. డీజే సౌండ్స్ ముందు నృత్యాలు చేసుకుంటూ హోలీ సంబురాల్లో మునిగి తేలారు.

**కొత్తకోట మార్చి 25 ప్రభాతవార్త:** కొత్తకోట మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో హోళి సందర్భంగా యువకులు పెద్దలు రంగులతో హోలి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. కొత్తకోటలో గణేష్‌నగర్‌కు చెందిన రచ్చకట్ట దగ్గర మహిళలు హోలీ సంబరాలలో భాగంగా వచ్చే వసంత రుతువు చిగురించే కొత్త ఆశలతో తమ జీవితాల్లోకి నూతనత్వాన్ని హోలి రూపంలో మహిళలు స్వాగతం పలికి పిల్లలు పెద్దలు అందరు కలిసి ఆటపాటలతో చప్పులతో ఉత్తేజంగా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆహ్లాదకరమైన వాతావరణంలో స్నేహపూర్వక భావంతో మోదుగ పూలతో హాని కలగని రంగులతో చేసిన రంగులను అందరు కలిసి చల్లుకుంటూ హోలి రంగుల నడుమ ఖేలీకేరింతలతో సంబరాలు చేసుకున్నారు. సంకిరెడ్డి పల్లి, కానాయపల్లి, గ్రామంలో హోలి సంబరాలుఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలోముస్తఫా, రావుల రఘువర్ధన్‌రెడ్డి, రావుల మురళీధర్‌రెడ్డి, శేఖర్ గౌడ్, బక్క గోవర్ధన్, మొగులయ్య, దారమోని నాగరాజు, బుద్దరం నర్సింహ, కొత్తనర్సింహ, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

**అమరచింత మార్చి 25 ప్రభాతవార్త:** అమరచింత మండలం పలు గ్రామాలలో సోమవారం హోలీ పండుగ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని నందిమల్ల, ఆర్ ఆర్ సెంటర్, మస్తీపూర్, ధర్మాపూర్, చంద్రగడ, నాగల్ కడుమూర్ గ్రామాలతోపాటు యువకులు, మహిళలు, పిల్లలు ఒకరిపై ఒకరురంగులు చల్లుకుంటూ ఆనందంగా హోలీ సంబరాలు జరుపుకున్నారు. అలాగే అమరచింత పట్టణంలోని యువకులు డ్యాన్సులు చేస్తూ రంగులు చల్లుతూ ఆనంద హోలీని ఘనంగా జరుపుకున్నారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు.

**రేవల్లి మార్చి 25 ప్రభాతవార్త:** రేవల్లి మండలంలోని వివిధ గ్రామాలలో హోలీ పండుగ పురస్కరించుకొని యువత, పెద్దలు, పిల్లలు, మహిళలు సోమవారం ఉత్సాహంగా హోలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. మహిళలు పాటలు పాడుతూ హోలీ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా తలుపునూరు, రేవల్లి వివిధ గ్రామాలలో ఆదివారం రాత్రి సంప్రదాయ బద్ధంగా కామ దహన కార్యక్రమం నిర్వహించారు. సోమవరం గ్రామస్తులు అంతా కలిసిహోలీ పండుగను ఆటపాటలతో రంగులు పూసుకుని సంతోషంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

**దేవరకద్ర,మార్చి25 ప్రభాతవార్త:** దేవరకద్ర, కౌకుంట్ల మండలాలలో సోమవారం హోలీపండుగను ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ముందుగా ఆదివారం రాత్రి ఆయా మండలాలలోని వివిధ గ్రామాలలోని ఆయా కూడళ్ళలలో ప్రత్యేక పూజల అనంతరం నిండుపౌర్ణమి వెన్నెల్లో కామునిదహనం కార్యక్రమాలను సాంప్రదాయరీతిలో భక్తిశ్రద్దలతో నిర్వహించారు. హోలీ పండుగ సందర్భంగా చిన్న, పెద్ద తారతమ్యం లేకుండా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని ఆనందంగా పండుగను జరుపుకొన్నారు.

**బిజినేపల్లి,మార్చి25 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరి జీవితాల్లో రంగులు నిండాలని హోలీ పండుగను ఆనందోత్సాహాల మధ్య చిన్నా పెద్దా తేడా లేకుండా సోమవారం మండలంలోని అన్ని గ్రామాల్లో హోలీ ఆడారు. పలు చోట్ల కామదహనాలు జరిపారు. మన్మధుని పరాకాష్టకు పరమ శివుడు ఆగ్రహరూపం దాల్చిన సందర్భంగా కాముడిని దహనం చేసిన రోజుగా కామదహనం జరుపుకున్నారు. ఈవేడుకల్లో భాగంగా మహిళలు, చిన్నారులు ఆటపాటలతో అలరించారు. అనంతరం నిర్వహించిన కామదహనానికి హాజరయ్యారు. అంతా మంచి జరగాలని వేడుకున్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ సంబరాల్లో గిరిజనులు మునిగిపోయారు. యువకులు సందడి చేశారు. డిజె పాటలకు డాన్సులుచేస్తూ ఎంజాయ్‌చేశారు. గిరిజనతండాల్లో హోలీపండుగసంబరాలు అంబరాన్ని తాకాయి. గిరిజనులు ఆడే ఆటపాటలు రంగుల వేడుకలు పలువురిని ఆకట్టుకున్నాయి. ప్రజా ప్రతినిధులు రాజకీయ పార్టీల నాయకులు ప్రజలకు హోలీ శుభా కాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరు ఆనందంగా, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు.

**తెల్కపల్లి, మార్చి 25 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో పరిసర గ్రామాలో సోమవారం రంగుల రంగేళి హోళీ పర్వదినాన్ని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం రాత్రి కామదహనం అనంతరం సోమవారం ఉదయం నుంచి చిన్నా, పెద్దా తేడాలేకుండా చిన్నారులు, పెద్దలు, యువకులు, మహిళలు రంగులు చల్లుకొని హోలీ పర్వదిన సంబరాలు నిర్వహించారు. హోలీ సంబరాలు మండలంలోని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో మహిళలు, పెద్దలు, యువకులు, చిన్నారులు పాల్గొన్నారు.

**మాగనూరు,మార్చి 25 ప్రభాతవార్త:** మాగనూరు మండలంలోని వివిధ గ్రామాలలో హోలీ సంబరాలు యువకులు ఘనంగా జరుపుకున్నారు. చిన్నా, పెద్దా తేడా లేకుండా కుల, మత బేధం కూడా తెలియకుండా రంగులన్ని ఒకటే అని మతాలన్ని ఒకటే అని అందరూ ఆనందంగా హోలీ సంబరాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టంగా భద్రత కల్పించారు.

**బాలానగర్,మార్చి 25 ప్రభాతవార్త:** బాలానగర్ మండల కేంద్రంతో పాటు బాలానగర్ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో హోలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ హోలీ పండగ అందరి జీవితాల్లో రంగులు నింపాలని ఈ సందర్భంగా ప్రజలందరూ కోరుకున్నారు.

**భూత్పూర్,మార్చి 25,ప్రభాతవార్త :** రంగుల వసంతకేలి హోలీ సంబరాలు సోమవారం భూత్పూర్ పట్టణ, రూరల్ ప్రాంతాల్లో బాలబాలికలు, యువతీ యువకులు, పలు పార్టీల నాయకులు ఘనంగా నిర్వహించారు. భూత్పూర్ పట్టణంతో పాటు అమిస్తాపూర్, గోప్లాపూర్, రాజీవ్‌స్వగృహ, పిద్దయ్యపల్లి, డబుల్‌బెడ్ ఇళ్ల సముదాయం, నల్లగుట్ట, మీట్య, వసురాం తండా, ఎల్‌కె తండా, నక్కలబండ తండా, నర్సింగాపూర్, శేర్పల్లిలలో యువకులు, బాలబాలికలు హోలీ వేడుకలు నిర్వహించారు. ఇకరూరల్‌ప్రాంతం పోతుల మడుగు, శేర్పల్లి(హెచ్), హస్నాపూర్, గోపన్నపల్లి, కొత్త, పాతమొల్గరలలో, కప్పెట, మద్దిగట్ల, ఎల్కిచర్ల, భట్టుపల్లి, ఏవీఆర్ కాలనీ, కరివెన, కొత్తూర్, తాటిపర్తి, అన్నాసాగర్, రావులపల్లి, తాటికొండలలో యువకులు కేరింతలు కొడుతూ హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు.









## హోలీ సంబరాల్లో పాల్గొన్న మంత్రి



హోలీ వేడుకల్లో మంత్రి జూపల్లి



**కొల్లాపూర్,మార్చి 25 ప్రభాత వార్త:** కొల్లాపూర్ పట్టణ ప్రజలు ఘనంగా హోలీ సంబరాలు జరుపుకున్నారు. హోలీ పండగ వేడుకల్లో రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొని కొల్లాపూర్ ప్రజలకు హోలీ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ నాయ కులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు మంత్రి జూపల్లితో ఒకరికొకరు రంగులు పూసుకుని ఆహ్లాదకరమైన వాతావరణంలో స్నేహపూర్వక భావంతో హోలీ సంబరాలు చేసుకున్నారు. పట్టణంలో మంత్రి జూపల్లి బైక్ ర్యాలీ నిర్వహించి వీధి వీధి తిరుగుతూ ప్రజలతో హోలీ సంబరాలు జరుపుకున్నారు. స్థానిక ప్రజలు ఆనందంగా మంత్రికి శుభాకాంక్షలు తెలియజేశారు. హోలీ వేడుకలను పురస్కరించుకుని నియోజకవర్గ ప్రజలకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కొల్లాపూర్ పట్టణ కౌన్సిలర్లు, మండల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీరామ చంద్రుడే అందరికీ ఆదర్శం

- పాలమూరు ప్రాజెక్టులను పూర్తిచేస్తాం: కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి మల్లురవి



**బిజినేపల్లి,మార్చి 25 ప్రభాతవార్త :** నేటి సమాజం శ్రీరామచంద్రుని ఆదర్శంగా తీసుకొని ఆయన బాటలో నడవాలని కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి డా. మల్లురవి కోరారు. కొట్టెం శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. జగదభిరాముడు సూచించిన మార్గంలో నడిచి పేదలకు సహాయం చేయడం అలవర్చుకోవాలన్నారు. ప్రతిజిల్లా కేంద్రంలో శ్రీరాముల వారి ఆలయాల నిర్మాణం చేపట్టాలన్నదే తమ లక్ష్యమని చెప్పారు. అనంతరం విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ పాలమూరు జిల్లాలో బీడువారిన ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని చెప్పారు. అనంతరం విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ పాలమూరు జిల్లాలో బీడువారిన ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని చెప్పారు. నాలుగు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు ప్రారంభించిన బిఆర్ఎస్ పార్టీ అసంపూర్తిగా వదిలేసి కోట్లరూపాయలను కొల్లగొట్టారని విమర్శించారు. మల్లురవిగా ఈ ప్రాంతానికి నేను సుపరిచితుడని నాయకుడిగా కాకుండా సేవకుడిగా పనిచేసి ఈ ప్రాంత అభివృద్ధి కోసం శాయశక్తులా కృషి చేస్తానన్నారు. అప్పట్లో ఎంపిగా ఉన్నప్పుడు వట్టెం దేవాలయ ఆవరణలో నవోదయ పాఠశాలలను తేవడం జరిగిందని ఈ ప్రాంతంలో ఎంతో మంది పేద విద్యార్థుల జీవితాల్లో నవోదయ వెలుగులు నింపిందని గుర్తు చేశారు. నేషనల్ హైవే ప్రాజెక్టు అయిన నల్గొండ రోడ్డు అచ్చంపేట కొల్లాపూర్ రోడ్లను అభివృద్ధి చేస్తామని అంతే కాకుండా ఎన్నోఏండ్ల నాటి చిరకాల కోరిక రైల్వే జంక్షన్‌ను కూడా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి పూర్తిచేసే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నిరుద్యోగ యువత కోసం స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టును తెచ్చి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మిద్దెరాములు, వట్టెం మాజీ సర్పంచ్ అమృత్‌రెడ్డి, మాన్యనాయక్, నీళ్ల రామకృష్ణ, వాల్యానాయక్, గోవిందనాయక్, నజీర్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా హోలీ వేడుకలు

**వనపర్తి టౌన్ మార్చి 25 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం హోలీ పండుగ సంబురాలు అంబరానంటాయి వనపర్తి పట్టణంలోని రాజీవ్ చౌరస్తాలో హోలీ పండుగ వేడుకలు సంబురంగా జరుపుకున్నారు. జర్నలిస్టు సోదరులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. పట్టణంలో ని రాజీవ్ చౌరస్తా, ఛత్రపతి శివాజీ, అంబేద్కర్, పొట్టి శ్రీరాములు, వివేకానంద చౌరస్తాల్లోకి నడుచుకుంటూ వెళ్లి వసంతోత్సవాలు జరిపారు. జర్నలిస్టులు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకుల, కార్యకర్తల ను కలిపి సోదర భావం తో రంగులు చల్లుకున్నారు. హోలీ పండుగ సందర్భంగా కలసిన ప్రతి ఒక్కరు రంగులు చల్లి శుభాకాంక్షలు తెలిపారు. యేడాది ఒక్క సారి వచ్చే వసంత కేళీ ఆనందాల మద్య జరుపుకున్నారు. పట్టణ పోలీసు స్టేషన్‌కు వెళ్ళి పోలీసులకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పోలీసుల, జర్నలిస్టుల సత్సంబంధాలు కొనసాగాలని జర్నలిస్టులు ఆకాంక్షించారు. పట్టణంలో కలిసిన ప్రతి ఒక్కరికి రంగులు చల్లి బసంతాల వేడుకను ఎత్తిపట్టారు. ప్రతిఒక్కరికి పిలుపునిచ్చారు. జిల్లా లోని ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, వ్యాపారులకు, ప్రజలకు హోలీ పండుగశుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంబటి స్వామి, అధ్యక్షులు లింగంగౌడ్, పూరిసురేష్, ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్, ఉపాధ్యక్షులు రవిశంకర్ గౌడ్, హుస్సేన్, రవి, ప్రసాద్, సంతోష్ యాదవ్, ఆంజనేయులు యాదవ్, కోశాధికారి రామకృష్ణా రెడ్డి, కార్యదర్శులు సాయిరాం, కడమంచి శేఖర్, సురేష్, సహాకార్యదర్శులు గంధం, రవి, బొల్లం ప్రవీణ్, కుమార్, ప్రచార కార్యదర్శి శ్రీనాథ్, కాగితాల గోపాల్, చిన్న బుద్ధారం రవికుమార్, అమీద్, చక్రవర్తి యాదవ్ ఖలీల్, స్వామి, ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, మాదిగ ఉద్యోగుల సంఘం నాయకులు గంధం గట్టయ్య, వెంకటస్వామి, వివిధ రాజకీయ పార్టీల నాయకులు వాల్మీకి సంఘం రాష్ట్ర కన్వీనర్ మాండ్ల దేవన నాయుడు వివిధ ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చెరువుల్లో అడుగంటుతున్న నీరు

- మోటర్లతో నీటిని స్వాహా చెసిన రైతులు
- మృత్యువాత పడ్డ చేపలు.. ఐదు లక్షలు నష్టం
- బోరుమంటున్న మత్స్య కారులు



చెరువులో నుంచి మోటర్లతో నీటిని తోడేస్తున్న దృశ్యం



గోపాలపేట మండల కేంద్రంలో కొత్తచెరువులోని మృత్యువాత పడ్డ చేపలు

**గోపాలపేట మార్చి 25 ప్రభాతవార్త:** మండలాల్లో కాలువల ద్వారా సాగు నీరు నిలిచిపోవడం పట్ల చెరువుల్లో ఉన్న సాగునీరు మోటర్ల సహాయంతో రైతులు నీటిని స్వాహ్ చేశారు. చెరువుల్లో నీరు అడుగంటడంతో చేపలు మృత్యువాత పడ్డాయి. ప్రభుత్వం చేప పిల్లలను కొనుగోలు చేసి వదిలారు. అట్టి చేపలు పెరిగి పెద్దవి మత్స్యకారులకు ఉపాధినిస్తుంది అనుకున్న తరుణంలో వేసవి తీవ్రంగా ఉండడం ఓ పక్క కె ఎల్ ఐ సాగునీరు కాలువల్లో నిలిచిపోడం పట్ల రైతులు వేసుకున్న పంట పొలాలు ఎండు ముఖం పడ్డాయి. మరో ప్రత్యామ్నాయం లేక రైతులు 15 నుంచి 20 దాకా ఒకే చెరువులో ఉన్న నీటిని మోటర్లతో తోడేశారు. చెరువుల్లో నీరు అడుగంటడంతో లక్షల్లో చేపలు చనిపోవడం జరిగింది. వనపర్తి జిల్లా గోపాలపేట మండలంలోని పలు చెరువుల్లోతో పాటు కార్పచెరువు పూర్తిగా ఎండిపోయింది. నీరు లేక మత్స్యకారులు చేపలను పట్టలేకపోయారు. ఒకొక్క చేప రెండు కేజీల నుంచి మూడు కేజీల వరకు ఉంది చేపలన్ని మృత్యువాత పడ్డాయి. దీంతో మత్స్యకారులు ఉపాధి కొల్పోయామని లబోదిబో మంటున్నారు. సుమారుగా ఒక్క చేరువులోనే ఐదు లక్షల విలువగల చేపలు చనిపోయాయని వాపోతున్నారు. ఇక రోజు రోజు మిగతా చెరువులోనే ఉన్న చేప పిల్లలు చనిపోయే అవకాశాలు ఉన్నాయని మత్స్యకారులు వాపోతున్నారు. ప్రభుత్వం మత్స్యకారుల ఉపాధి కోల్పోయిన వారికి ఆర్థిక సహాయం చేయాలని కోరారు.

# బెల్లం 50 రూపాయలకే కిరాణా షాపుల్లోనే అమ్మాలి

**వనపర్తి టౌన్,మార్చి 25,ప్రభాతవార్త :** గత ఐదు సంవత్సరాలుగా వనపర్తి లో కిరాణా షాపుల్లో బెల్లం అమ్ముకుండా వర్తక సంఘం పేరిట అమ్మటాన్ని నిరసిస్తూ వస్తున్నాం. ప్రభుత్వం మారినా వ్యవస్థ మారలేదు. అనడానికి నిదర్శనం ఇలాంటి సాక్షాలే గతంలో తప్పులు ఇప్పుడు ఎలా ఒప్పుఅవుతాయి. సంఘాల పేరిట కొందరు మాత్రమే ప్రజలను మోసం చేయడం ఆపాలి బీద కిరాణా షాపులు అన్ని వస్తువులు అమ్ముకుంటున్నప్పుడు బెల్లం ఎందుకు అమ్ముకోకూడదు నిషేధిత బెల్లం మాత్రమే అమ్మకూడదు. పండగ పూట తెల్ల బెల్లం అందరూ అమ్ముకోవచ్చు గత సంవత్సరం ఎక్సైజ్ సీఐ చెప్పిన మాట ప్రకారం ప్రతికిరాణంలో తెల్లబెల్లాన్ని అమ్ముకోవచ్చు కానీ కొందరు అధికారులతో కుమ్మక్కై లోడ్ ప్రకారం బెలన్లం తేస్తూ అధిక ధరకు కిరాణా లకు ఇవ్వడం వలన సామాన్య ప్రజలపై కిలో కనీసము 30 రూపాయలు చొప్పున భారం పడుతుంది. దీన్ని అరిక ట్టాలని గత రెండు సంవత్సరాలుగా ఐక్యవేదిక పోరాడుతుంది. ఆదివారం నాడు కొత్త సంఘం వారితో మాట్లాడి ఇప్పుడున్న బెల్లం 55 రూపా యలకు పండగ పూట 50 రూపాయలకే అమ్మాలని చెప్పడంతో వారు ఒప్పుకొని రేపటినుండి అదేవిధంగా చేస్తామని చెప్పడంతో వారికి ధన్య వాదాలు తెలుపుతూ ప్రజలకు సేవ చేయండి కానీ, శావ చేయవద్దు అని తెలుపడం జరిగింది. బెల్లం ఒక వేళ 50 రూపాయల కంటే ఎక్కువగా అమ్ముతే వారి పై చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ శాఖ వారిని కలెక్టర్ ని కోరడం జరుగుతుంది అని తెలిపారు.

## పంటలు కాపాడాలంటూ అధికారులకు వినతి

**ఆత్మకూర్ మార్చి 25 ప్రభాతవార్త:** వడ్డెర కులస్తుల పంటలు కాపాడండి. మండల కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని పరమేశ్వర స్వామి చెరువు ఆయకట్టు కింది వడ్డెర కులస్తుల పంటలు కాపాడాలంటూ పలువురు అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు గడచిన కొన్ని సంవత్సరాలుగా చెరువులో నీరు నిలువ ఉంటున్నప్పటికి పంటలు వేసుకోవడం మూలంగా కేవలం చేపల పెంపకానికి మాత్రమే వాడుతున్న సందర్భంలో ప్రస్తుత రబీ సీజన్ కు సంబంధించి వడ్డెర కలస్తులకు చెందిన 40 మంది రైతులు తమ పొలాలతో పాటుగా ఆత్మకూర్ మాజీ సర్పంచ్, ఆత్మకూర్ మాజీ జెడ్పిటిసి సభ్యులు తదితరుల పొలాలను సైతం నార్మల్ వేసుకుని పంటలు వేసుకున్న తరుణంలో నీటిని కిందికి విడుదల చేయకూడదు అంటూ సోమవారం రోజు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో వడ్డెర కులస్తులు ఆందోళనకు గురవుతున్నారు తాము వేసుకున్న పంటలు కాపాడాలంటూ గత 15 రోజులుగా నీటిపారుదల శాఖ అధికారులకు పెబ్బేర్ ఇరిగేషన్ అధికారులకు వినతి పత్రాలు సమర్పించడంతో నిటిపారుదల శాఖ ఏఈ సంఘటన స్థలాన్ని సందర్శించి పంటలు కాపాడుతామంటే హామీ ఇచ్చిన నేపథ్యంలో ప్రస్తుతం పట్టాణానికి చెందిన కొందరు ఉద్దేశ్యపూర్వకంగా నీటిని విడుదల చేయకూడదు అంటూ సోషల్ మీడియాలో వైరల్ చేయడం ఎంతవరకు సమంజసం అనివారు ప్రశ్నిస్తున్నారు. పరమేశ్వర స్వామిచెరువుకు మూడు తూములు ఉన్న నేపథ్యంలో ప్రస్తుతం నార్లకుంట వద్ద ఉన్నటువంటి తూములో మాత్రమే మీరు బయటకు వెళ్లడం జరుగుతున్న నేపథ్యంలో అధికారులు ఇప్పటికైనా సందర్శించి బీద రైతులపైన తమ పంట పొలాలను కాపాడేందుకు తక్షణమే చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు

## మల్లురవిని భారీ మెజార్టీతో గెలిపించాలి

### రాష్ట్ర దళిత సంఘాల సమాఖ్య అధ్యక్షుడు మారేడు గోపాల్

**కొల్లాపూర్,మార్చి25 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ పార్లమెంటరీ కాంగ్రెస్ అభ్యర్థిగా డా. మల్లురవిని ఎన్నిక చేసినందుకు కాంగ్రెస్ పార్టీ కేంద్ర నాయకత్వం అయిన ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేకు, సోనియా గాంధికి, రాహుల్‌గాంధికి, ప్రియాంకగాంధికి రాష్ట్ర దళిత సంఘాల సమాఖ్య అధ్యక్షులు మారేడు గోపాల్ ధన్యవాదాలు తెలియజేశారు. మల్లురవికి టికెట్ రావడానికి తన పూర్తి మద్దతు, సహాయ సహకారాలు అందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి, రాష్ట్ర మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావుకు నాగర్‌కర్నూల్ పార్లమెంటరీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నటువంటి అందరు శాసనసభ్యులకు, డిసిసి అధ్యక్షులకు టికెట్ రావడానికి నైతికంగా సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులందరికి పేరుపేరునా కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు. పార్లమెంటరీ ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు దళిత సంఘాలు అభిమానులు అందరు కలిసి కట్టుగా కష్టిచి పనిచేసి ఇప్పటివరకు చరిత్రలో కనివిని ఎరుగని విధంగా అత్యధిక మెజార్టీతో మల్లురవిని గెలిపించి నాగర్‌కర్నూల్ పార్లమెంటరీ నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటు అందించాల్సిందిగా పిలుపునిచ్చారు.

## ఘనంగా ప్రారంభమైన ఈదమ్మ జాతర

**భూత్పూర్,మార్చి 25,ప్రభాతవార్త:** భూత్పూర్ మండలం ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి స్వగ్రామం మద్దిగట్లలో గ్రామదేవత ఈదమ్మ జాతర మహోత్సవాలు సోమవారం ఘనంగా ఆరంభమయ్యాయి. రెండ్రోజుల పాటు జరిగే ఈ జాతర మహోత్సవాలలో తొలిరోజు సోమవారం అమ్మవారికి బోనాలు, ఎద్దులబండ్ల ప్రదర్శన నిర్వహించారు. ఈఎద్దులబండ్ల ప్రదర్శనలో భూత్పూర్ మండల పరిషత్ అధ్యక్షుడు కదిరే శేఖర్‌రెడ్డితో పాటు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అందంగా అలంకరించిన ఎద్దుల బండ్ల ప్రదర్శనలో పాల్గొని ఎద్దుల బండ్లను తోలారు. అనంతరం ఈదమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



